చట్టాలు రద్దు చేసేదాకా పోరు..

కేంద్రానికి ప్రజాసంఘాల హెచ్చరిక

- కేసీఆర్ కలిసి రావాలని డిమాండ్
- రాస్తారోకో...అరెస్టులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఢిల్లీలో రైతాంగ ఉద్యమానికి సంఘీభావంగా ప్రజాసంఘాలు రాస్తారోకో ప్రకటించాయి. కేంద్రం తీసుకొచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలు రద్దు చేసేదాకా కేంద్రాన్ని వదలబోమని హెచ్చరించాయి. విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశాయి. గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గొల్కోండ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టాయి. వందలాది మంది ర్యాలీగా బయలుదేరి రోడ్డుపై బైటాయించారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. మోడీ డౌన్ డౌన్, వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలనీ, మోడీ నిరంకుశ వైఖరి విడనాడాలంటూ గొంతెత్తారు. ఈ సందర్భంగా నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. రోడ్డు మీద భైఠాయించిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ వ్యవసాయ చట్టాల రద్దు కోసం, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ కోసం ఢిల్లీలో రైతులు శాంతియుతంగా చేస్తున్న నిరసనలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రనిర్బంధం ప్రయోగించడాన్ని ఖండించారు. బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేకమైందని విమర్శించారు. ఈ చట్టాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకమా? అనుకూలమా? చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ ఎన్నికల సందర్భంగా ఈ చట్టాలను వ్యతిరేకిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారనీ, ఆ తర్వాత వాటిపై ఏమీ మాట్లాడటం లేదన్నారు. ఈ చట్టాలకు టీఆర్ఎస్ వ్యతిరేకమైతే నిరసన తెలుపుతున్న తమను ఎందుకు అరెస్టులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి దిగొచ్చి కేంద్రం తెచ్చిన ఈ చట్టాలను వ్యతిరేకించాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నా...కేంద్రానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు.

బీజేపీ సర్కారు రైతుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేక వారి మధ్య చిచ్చు పెట్టే కుట్ర చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4డిగ్రీల చలిలోనూ రైతులు ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారనీ, ఉద్యమంపై ఫిరంగులు, బాష్పవాయుగోళాలు ప్రయోగించి, రైతులను భయాందోళనకు గురి చేస్తున్నదని విమర్శించారు. ఈ ఉద్యమం సందర్భంగా కొంత మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను రద్దు చేసేదాక ఉద్యమం ఆగబోదని తెలిపారు. రైతాంగ పోరాటానికి మద్దతుగా టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి రావాలని కోరారు. పట్నం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి డిజి నరసింహారావు మాట్లాడుతూ చట్టాలను రద్దు చేసేదాక ఉద్యమం సజీవంగా కొనసాగుతుందని తెలిపారు. మోడీ సర్కారు నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోడీ పునరాలోచించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, మూడ్‌శోభన్ (తెలంగాణ రైతు సంఘం), పుణ్యవతి, టి జ్యోతి, (ఐద్వా), జి నాగయ్య (వ్యవసాయ కార్మిక సంఘం), రాజారావు, పాలడుగు భాస్కర్, వంగూరు రాములు, ఎస్ రమ, పి జయలక్ష్మి, కోటంరాజు (సీఐటీయూ), ఎంవి రమణ (చేతివృత్తిదారులు సమన్వయకమిటీ), విప్లవ్, విజయకుమార్ (డివైఎఫ్ఐ), శ్రీరాంనాయక్, బండారు రవికుమార్ (గిరిజన సంఘం), కె పార్థసారధి, సి రామచంద్రారెడ్డి, వెంకటేష్, ఈశ్వర్‌జితేందర్(ఐలు), జావేద్ (ఎస్ఎఫ్ఐ), అబ్బాస్ (ఆవాజ్), లెల్లెల బాలకృష్ణ (టీఎంకేఎంకేఎస్), కొమ్ము విజయకుమార్(కేవీపీఎస్), నరేష్ (రజకవృత్తిదారులు), నగర నాయకులు ఎం శ్రీనివాస్, కామేష్, ఆర్ వెంకటేష్, అరుణజ్యోతి, స్వర్ణలత, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో...
SFI
CITU
AIKS

ఇక సెలవు...

నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య(64) అంత్యక్రియలు గురువారం నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెంలో అశ్రునాయనాల నడుమ జరిగాయి. అంత్యక్రియల్లో సీఎం కేసీఆర్, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరై నివాళులర్పించారు. నర్సింహయ్యను కడసారి చూసేందుకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానులు, ప్రజలు, టీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. నర్సింహయ్య స్వగ్రామమైన పాలెంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు జరిగాయి.

ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ఈనెల 1న హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో మృతిచెందిన విషయం తెలిసిందే. విదేశాల్లో ఉన్న ఆయన కుమార్తె రావడం ఆలస్యం కావడంతో భౌతికకాయాన్ని నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రిలో భద్రపర్చారు. గురువారం ఉదయం తెల్లవారుజామున నకిరేకల్‌లోని ఆయన స్వగృహానికి తీసుకొచ్చి ప్రజల సందర్శనార్థం ఉంచారు. అనంతరం పాలెంలోని వ్యవసాయ క్షేత్రంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రభుత్వ లాంచనాలతో...

నోముల నర్సింహయ్య అంత్యక్రియలకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఉదయం 11-37 నిమిషాలకు పాలెం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఆయన ల్యాండ్ అయ్యారు. నర్సింహయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో మాట్లాడి ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని ఆదేశించారు. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. పోలీసులు గౌరవార్థం గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. నర్సింహయ్య కుమారుడు భగత్‌కుమార్ తండ్రి చితికి నిప్పంటించారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకూ సీఎం అక్కడే ఉన్నారు. 12:34నిమిషాలకు సీఎం హైదరాబాద్‌కు వెళ్లిపోయారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి, సీతారాములు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి నివాళి అర్పించారు. శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్, మంత్రులు మహమూద్ అలీ, జగదీశ్‌రెడ్డి, ఈటల రాజేందర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మెన్లు, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎస్పీ ఏవి రంగనాథ్, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, వి.చంద్రశేఖర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ప్రతీమా సింగ్, వెంకటరాంరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని నివాళ్లర్పించారు.

వ్యాక్సినేషన్‌కు సన్నద్ధం

- సమన్వయంతో పనిచేయాలి:సోమేశ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

కోవిడ్-19 మొదటి దశ వ్యాక్సినేషన్ కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో వ్యాక్సినేషన్ నిమిత్తం మొదటి ప్రాధాన్యతగా ఫ్రంట్‌లైన్ వర్కర్స్ అయిన ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో కూడిన డేటా బేస్ తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ మొదటి సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా రాష్ట్రంలో కోవిడ్ వ్యాక్సినేషన్ సన్నద్ధతపై కమిటీ చర్చించింది. ఈసందర్భంగా సీఎస్ సోమేశ్‌కుమార్ మాట్లాడుతూ కోవిడ్ వ్యాక్సినేషన్‌కు సంబంధించి కోల్డ్‌చైన్ సౌకర్యాలు, రవాణా, వైద్య సిబ్బందికి శిక్షణ, లాజిస్టిక్ ఏర్పాట్లు, ఇఇసి ప్రచారం, వైద్య సౌకర్యాల మ్యాపింగ్ తదితర అంశాలపై సీఎస్ సమీక్షించారు. వ్యాక్సినేషన్ సెంటర్ల నిర్వహణకు అవసరమైన ప్రోటోకాల్‌ను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్, అదనపు డీజీ జితేందర్, యువజన సర్వీసుల ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్, వైద్య ఆరోగ్యశాఖ్ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఆ చట్టం కార్పొరేట్లకు అనుకూలమే..

నవతెలంగాణ-చిన్నకోడూర్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టం కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలోని 5 రాష్ట్రాల నుంచి 99 వేల ట్రాక్టర్లలో రైతులు ఢిల్లీకి కదిలొచ్చి ఈ వ్యవసాయ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలిపితే, కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనను అణిచివేసే యత్నం చేసిందని విమర్శించారు. దాంతో ముగ్గురు వాటర్ క్యాన్ తగిలి మృతిచెందగా, మరో ఇద్దరు చలి తీవ్రతతో మృతిచెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదుగురి రైతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఉచితంగా కరెంటు సరఫరా చేస్తూ రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జీఓ తెచ్చి రైతులను అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంతకు ముందు ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు మంత్రి చెక్కులను పంపిణీ చేశారు.

VIJAYA BHARATHI COLLEGE OF EDUCATION(B.Ed)
Phase-II, Sri Sai Colony, Opp. Radio Relay Tower, Hayathnagar, R.R. (Dist.) -501505.
Ph: 9849763800 , 9291415346 mail.vccs_kes@yahoo.com"

WANTED ASST. PROFESSORS FOR THE FOLLOWING SUBJECTS FOR B.ED
1. PEDAGOGY OF ENGLISH-1 2. PEDAGOGY OF TELUGU-1
3.PEDAGOGY OF SOCIAL STUDIES -2
4.PERSPECTIVES IN EDUCATION-3 5.PEDAGOGY OF MATHEMATICS-1

Qualification and Experience :Postgraduate degree Relevant subject with minimum 55 % Marks and M.Ed Degree from a recognised University with minimum 55 %Marks and NET/SET/Ph.D qualified.

Candidates can submit their resumes along with Copies of certificates, Photos, Aadhar Card & Pancard with all originals (or)mail the copies to above college address or mail.vccs_kes@yahoo.com on or before 4th December 8PM 2020.

PRINCETON
COLLEGE OF PHARMACY
Korremula (V), Ghatkesar (M), Medchal Dist.
Contact No: 9394544566, 9247751298
ADMISSIONS IN CATEGORY 'B' SEATS IN PHARMACY
COURSE B.PHARMACY | M.PHARMACY

Applications are invited for admission into B.Pharmacy and M.Pharmacy from the eligible candidates along with photocopies of certificates for verification and allotment as per the regulations on or before 05-12-2020. Contact No's. 9908224092, 9394544566.

Sd/- Principal

ఐబిసి, 2016 క్రింద అమ్మకపు ప్రకటన
మెసర్స్ టైటన్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
లిక్విడేటర్ చిరునామా: 7-1-285, ఫ్లాట్ నెం.103, బల్కంపేట్, హైదరాబాద్-38.

[illegible] https://bankauctions.in [illegible]

అసెట్ వివరణ	[illegible]	వేలం తేదీ & సమయం	రిజర్వు ధర రూ.లలో	ధరావత్తు మొత్తం & [illegible]
[illegible] 133/A, 149/2/A, 120/1, 123/E, 123/A, 118/EE/2, 135/A, 139/AA, 140/D/1, 144/A, 140/D/4, 142/K, 180/A, 144/AA, 149/1/A1, 149/1/AA, 149/1/A2, 149/E, 138/1/A2, 134/AA/2, 134/E/2, 134/D/2, 141/E1, 141/D, 71/A, 159/A, 148/E, 149/1/E, 149/2/E, 151/1/E, 151/2/E, 149/1/D, 148/A, 149/1/A, 151/2/A, 138/1/D, 138/2/E, 138/1/LU, 138/2/H, 138/1/F, 134/A, 146, 119/A/2, 119/C2/2, 156/C2/2, 148/D(EE), 151/1/D, 151/2/D, 133/B, 148/1/B, 151/1/B, 151/2/B, 133/C, 148/C, 120/1, 123/A, 135/A, 148/E, 149/1/A, 149/2/E, 151/1/E, 138/1/D, 133/AA/2, 148/AA/2, 159/A, 144/A [illegible] 207.10 [illegible]	19 డిసెంబర్, 2020న [illegible]	22 డిసెంబర్, 2020న [illegible] 1.00 [illegible]	7,62,56,819/-	Rs. 76,25,682/- [illegible] 19 డిసెంబర్, 2020న
[illegible]		22 డిసెంబర్, 2020న [illegible] 4.00 [illegible]	90,26,508/-	Rs. 9,03,000 19 డిసెంబర్, 2020న [illegible]
5 వెహికల్స్ [illegible]	19 డిసెంబర్, 2020న	22 డిసెంబర్, 2020న [illegible]	7,05,000/-	రూ.1.77 [illegible] 22 డిసెంబర్, 2020న [illegible]

[illegible] bankauctions.in [illegible] titanirp@gmail.com [illegible] madhucs1@gmail.com [illegible]

తేది : 04-12-2020
ప్రదేశం: హైదరాబాద్
[illegible] Cell: 9177715558
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00181/2017-18/10360
E-mail IDs: titanirp@gmail.com or madhucs1@gmail.com

7SEAS ENTERTAINMENT LIMITED
Plot No. 60, Flat No. 301, 3rd floor, "Abhi's Hiranya", Kavuri hills, Madhapur, Hyderabad-500033,Telangana.
29వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

[illegible] https://www.evotingindia.com [illegible] www.7seasent.com [illegible] www.bseindia.com [illegible] info@vccilindia.com [illegible] investors@7seasent.com [illegible] www.evotingindia.com [illegible] helpdesk.evoting@cdsl india.com [illegible] 1800225533 [illegible] 040-23818475 [illegible] info@vccilindia.com [illegible] www.7seasent.com [illegible]

For 7Seas Entertainment Limited
సం/-
[illegible]
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 03-12-2020

ప్రకటన
ఫారం నెం.యుఆర్‌సి.2
[illegible]
పిన్ కోడ్ - 122050 వారి కార్యాలయానికి పంపవచ్చు, నకలును మా కంపెనీ రిజిస్టర్ ఆఫీసుకు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా పంపించవలసినదిగా కోరుతున్నాము.
ప్రదేశం : హైదరాబాదు తేది : 29-10-2020
ఫర్ ఇండియన్ సెక్యూరిటీ ఫోర్స్
సం/- ప్రత్యూష దేవి
(పార్టనర్)

Ref No.DCB/Sec 13(2)/Nov/2020_2
Date: 12-11-2020
DCB BANK

1) దేవిని శ్రావణ్ (ఋణగ్రహీత), ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, ప్రేమ నిలయం, ప్లాట్ నెం.12, హెచ్.నెం.11-3-382, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500026. మరియు 11-3-292/18, 1వ అంతస్తు, శ్రీనివాస నగర్, పద్మారావు నగర్, హైదరాబాద్, తెలంగాణ-500026. 11-3-292/10, ప్లాట్ నెం.9, శ్రీనివాస కాలనీ, పద్మారావు నగర్, హైదరాబాద్, తెలంగాణ-500025.
2) డి.జయశ్రీ (సహ-ఋణగ్రహీత), 11-3-292/18, 1వ అంతస్తు, శ్రీనివాస నగర్, పద్మారావు నగర్, హైదరాబాద్, తెలంగాణ-500026.
3) కృష్ణ దేవిని (సహ-ఋణగ్రహీత), 11-3-292/18, 1వ అంతస్తు, శ్రీనివాస నగర్, పద్మారావు నగర్, హైదరాబాద్, తెలంగాణ 500026.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.
డియర్ సర్/మేడమ్,

1 మేము డిసిబి బ్యాంక్, మాలోని ఒక కార్యాలయం: 8-2-120/84, 2వ అంతస్తు [illegible], బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 వద్దగల మేము, మీ అభ్యర్థనపై ది.11-10-2013 & ది.09-10-2014న [illegible] హోమ్‌లోన్: రూ. 23,50,000/- మరియు బిజినెస్ లోన్: రూ. 4,86,000/- మొత్తం రూ. 28,36,000/- [illegible] HHOMSEC00034007 & HHOMSEC00040584 [illegible].
2 [illegible] ది.12-11-2020 [illegible] రూ. 22,65,781/- [illegible].

క్ర సం	ఋణ ఖాతా నెం. & ప్రొడక్ట్	ఋణ మొత్తం రూ.	డిస్‌బర్స్‌మెంట్ తేది.	తేది నాటికి వడ్డీ రేటు	12-11-2020 నాటికి పూర్తి బకాయి మొత్తం రూ.
1	HHOMSEC00034007 & Home Loan	23,50,000	22-10-2013	12.29%	Rs. 20,46,873/-
2	HHOMSEC00040584 & Business Loan	4,86,000	18-10-2014	15.79%	Rs. 2,18,908/-
	మొత్తం	28,36,000			Rs. 22,65,781/-

3. [illegible] ది.05-03-2020న [illegible].
4. [illegible] తెలంగాణ, సికింద్రాబాద్, శ్రీనివాసనగర్ కాలనీలో ప్లాట్ నెం.12, జి.హెచ్.ఎమ్.సి నెం.11-3-382 కలిగిన 303.33 చదరపు గజాలు లేదా 253.76 చదరపు మీటర్ల నివాస స్థలం. [illegible]
[illegible]

Repco Home Finance
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
[illegible] 7-149, [illegible] హైదరాబాద్-500007.
డిమాండ్ నోటీసు
[illegible]

1	2	3	4	5
నం.	శాఖ	ఋణగ్రహీతలు & హామీదారులు	[illegible]	సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు
1	[illegible]	శ్రీ [illegible] రెడ్డి- ఋణగ్రహీత [illegible]	₹ 4,26,199/- + ₹ 14,51,122/- + ₹ 1,94,306/- from 04-06-2019 + Interest & Cost	రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ [illegible]

[illegible]
తేది: 21-06-2019
(SARFAESI [illegible] 2002)

కెనరా బ్యాంక్ | SyndicateBank
[illegible] బ్రాంచ్, హైదరాబాద్, Ph: 98483 21263,94409 05050.
[illegible]
[illegible] 3063791 000365, [illegible] TATA ACE FACELIFT HT BSIV 2014 [illegible] AP 29 W3229 [illegible] MAT445553EVC13763, [illegible] 275ID107CVYS31558, [illegible]
[illegible] రూ.60,000/-
[illegible] 11-12-2020న [illegible]
[illegible]
తేది: 03-12-2020, ప్రదేశం: హైదరాబాద్ సం/- [illegible]

INDIAN INSTITUTE OF INSURANCE SURVEYORS AND LOSS ASSESSORS
CIN: U80902TG2005NPL047675
Registered Office: 6-1-73, Office No. 104 & 106, First Floor, Saeed Plaza, Lakdikapul, Hyderabad-500004, Telangana, India.
E-mail: admin@iiisla.co.in, Website: http://www.iiisla.co.in, Tel: 040-23261072/73

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అస్సెసర్స్ యొక్క 12వ వార్షిక సర్వసభ్య సమావేశం

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అస్సెసర్స్ (ది కంపెనీ) యొక్క సభ్యుల 12వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) సోమవారం, 28.12.2020న ఉ.11.00గం.లకు [illegible] ది ప్లాజా హోటల్, 6-3-870, గ్రీన్‌ల్యాండ్స్, సిఎం క్యాంప్ ఆఫీసు ప్రక్కన, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్ద నిర్వహించబడును [illegible] 8 ఏప్రిల్, 2020, 13 ఏప్రిల్, 2020 మరియు 5 మే, 2020 [illegible] 2013 [illegible] https://www.iiisla.co.in [illegible] admin@iiisla.co.in [illegible]

For M/s. INDIAN INSTITUTE OF INSURANCE SURVEYORS AND LOSS ASSESSORS
[illegible]
DIN: 02629173
ప్రదేశం: హైదరాబాద్
తేది: 03-12-2020